www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
గురువారం 9 నవంబర్ 2023 పేజీలు : 10



# ఖమ్మం చరిత్రలో ఇన్ని నిధులు ఎప్పుడైనా వచ్చాయా...

ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్

2లో

# పెరిగిపోయిన కుల రాజకీయాల ప్రాముఖ్యత

## కుల మతాల చుట్టూ సంక్షేమ పథకాలు



2లో..

ఒకప్పుడు ఉత్తర భారత దేశానికే పరిమితమైన కుల రాజకీయాలు ఇప్పుడు తెలంగాణలోని అన్ని పార్టీల్లో కనిపిస్తున్నాయి. బిజేపికే పరిమితం అనుకున్న మత రాజకీయం ఇప్పుడు కాంగ్రెస్, బి.ఆర్.ఎస్.లోనూ విస్తరిస్తున్నాయి. కుల మత రాజకీయాల సమీకరణాల తోనే అధికారం పొందవచ్చనే ప్రగాఢ నమ్మకం అన్నీ పార్టీల్లో నాటుకుపోయింది. ప్రస్తుతం తెలంగాణలో పోటీ పడుతున్న ప్రధాన మూడు పార్టీలు పోటీ పడి మరీ ఈ పద్ధతి నూ అవలంభిస్తున్నాయి. మొదటి అస్త్రం కుల,మత సమీకరణాలు కాగా రెండో అస్త్రం ఉచిత పథకాలు,వీటి చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. ఇక కుల సంఘాలు ఎవరికి వారే తమ తమ సమీకరణాల తో పోటీ లో ఉన్న అబ్యర్థుల నుంచి తమ వాటా లాగేసుకుంటున్నారు. ఇదే తీరు మత పరంగా కూడ జరుగుతుంది. నియోజక వర్గం లో ఏ సామాజిక వర్గానికి ఎన్ని ఓట్లు ఉన్నాయో వారిని తమ దారికి తెచ్చుకునెంధుకు కావాల్సిందేమిటి అనే విషయాల పైనే కసరత్తు సాగుతుంది. ఎన్నికల్లో గెలువాలనే ఏకైక లక్ష్యం తో ఎంత ఖర్చు కైనా వెనుకాడకుండా ఖర్చు చేయడం సాధారణ విషయంగా మారింది. గెలుపు అనే లక్ష్యాన్ని సాధించాలనే తాపత్రయం తప్ప మరేం లేదు. వాటా దొరకని వారు పార్టీ సిద్దంతాలు, ప్రాంత అభివృద్ధి అనే సోత్కు కారణాల తో పార్టీ లు మారుతున్నారు. వాస్తవానికి ఎన్నికలు ఒక రకమైన వ్యాపారంగా మారిపోయాయి. ఎవరికి ఎటు ఎక్కువ లాభం వస్తే అటు జంప్ అవడం. కొందరు రెండేసి , మూడేసి పార్టీ లు మారిన మహానుభావులు కూడ ఉన్నారు.పెట్టుబడి దారుడుకి కావాల్సింది గెలుపు, జై కొట్టే వారికి కావాలి డబ్బు. ఈ రెండింటి కాంబినేషన్ లో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ సాగుతుంది. ప్రజల గురించి పట్టించుకునే పార్టీలు దాదాపుగా లేవనే చెప్పవచ్చు. ప్రజా జీవన విధానాన్ని మెరుగు పరిచే ఏ ఒక్క అంశం కూడా ఇంత వరకు ఏ పార్టీ ప్రకటించలేదు.

- సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్

# కేసీఆర్ విజనరీ లీడర్..

- దేశంలో కేసీఆర్ లాంటి నాయకుడు లేడు
- అభివృద్ధి,సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష
- సతీష్ కుమార్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన హుస్నాబాద్ బీఆర్ఎస్ ఇంచార్జ్ పెద్దిరెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్




హుస్నాబాద్/సిద్దిపేట (అక్షరం న్యూస్) : హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ నుండి భారీ ర్యాలీగా, నియోజకవర్గం నలుమూలలు,పలు గ్రామాల నుండి వేలాదిమంది గులాబీ శ్రేణులు వెంటరాగా, గాంధీ చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా హుస్నాబాద్ ఐఓసి కార్యాలయానికి చేరుకొని హుస్నాబాద్ ఆర్డిఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెనిషాలోమ్ సమక్షంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సతీష్ కుమార్-డాక్టర్ షమిత దంపతులు అనంతరం సతీష్ కుమార్ తల్లిదండ్రులు మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు- సరోజనదేవి ల ఆశీర్వాదం తీసుకొని, సతీష్ కుమార్ కుమారుడు ఇంద్రనీల్, ఇతర కుటుంబ సభ్యులు తరలి రాగా భారీ ర్యాలీగా మిగతా2 లో..




## నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఆశీర్వదించండి

- రామగుండం ప్రజలకు నా శ్వాస ఉన్నంతవరకు సేవ చేస్తా
- రామగుండం ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

2లో..

# మళ్లీ ఆశీర్వదించండి..

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బి ఆర్ ఎస్ కి శ్రీరామరక్ష
- నామినేషన్ దాఖలు చేసిన సతీష్ కుమార్

2లో

హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్) : అభివృద్ధి, సంక్షేమ పథకాలే బి ఆర్ ఎస్ కి శ్రీరామరక్ష అని, మూడోసారి సేవ చేసేందుకు మళ్లీ గెలిచేలా ఆశీర్వదించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ప్రజలను కోరారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. హుస్నాబాద్ నియోజవర్గ స్థాయిలో పలు గ్రామాల నుండి వేలాది మంది గులాబీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఐఓసి కార్యాలయానికి చేరుకొని, ఆర్డిఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెన్షాలోమ్ సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సతీష్ కుమార్ డాక్టర్ షమిత దంపతులు సతీష్ కుమార్ తల్లిదండ్రులైన మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు సరోజనదేవిల ఆశీర్వాదం తీసుకొని, సతీష్ కుమార్ కుమారుడు ఇంద్రనీల్, ఇతర కుటుంబ సభ్యులు భారీ ర్యాలీగా తరలి వెళ్లి నామినేషన్ వేశారు.



# నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఆశీర్వదించండి

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ అక్షరం న్యూస్:** ఈనెల 9న తన నామినేషన్ ను పురస్కరించుకొని ఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన 'నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభ'కు హాజరై తనను ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి కోరుకంటి చందర్ నియోజకవర్గ ప్రజలను కోరారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్ రావు తో కలిసి మాట్లాడారు. 2018లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే బరిలో నిలిచిన తనకు సహాయ సహకారాలు అందించి, సంపూర్ణ మద్దతు తెలిపి 26 వేల మెజారిటీతో గెలిపించారని, ఈ ప్రాంత ప్రజలు తనను కష్టకాలంలో కడుపులో పెట్టుకొని సంజీవని ఇచ్చి కాపాడారని, వారి రుణం తీర్చుకునేందుకే నియోజకవర్గంలో మెడికల్ కళాశాలతో పాటు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానన్నారు. 2014లో రాష్ట్రం సిద్ధించాక ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్న క్రమంలో ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తున్న తరుణంలో ఇక్కడి పరిస్థితులను వివరించి, తనను ఒప్పించి మెప్పించి, జిల్లా కేంద్రం కాకపోయినా మెడికల్ కళాశాలను తీసుకురాగలిగానన్నారు. రామగుండం నియోజకవర్గంలోని కార్మిక, కర్షక, సకల వర్గాల ప్రజల సంక్షేమం కోసం, ప్రతిక్షణం ప్రజాహితం కోసమే పనిచేశానన్నారు. కరోనా వంటి పరిస్థితుల్లోనూ కష్టాల్లో, ఇబ్బందుల్లో ఉన్నవారికి ఆసరాగా, అండగా నిలిచానన్నారు. రోజులో దాదాపు 16 నుండి 18 గంటలు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే వెచ్చించానన్నారు. తన జీవితం ఈ ప్రజలకే అంకితమని, తన చివరి శ్వాస ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటానన్నారు. ముంపుకు గురవుతున్న లోతట్టు ప్రాంతాల రక్షణ కోసం గోదావరి నదికి కరకట్టను నిర్మించాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ఇంజనీరింగ్ కళాశాల, మైనింగ్ పాలిటెక్నిక్, ఐటి, ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణం, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, ఎస్సీ, బీసీ స్టడీ సర్కిల్స్, అంబేద్కర్, మహిళా స్వశక్తి భవనాలు, పార్కులు, క్రీడా ప్రాంగణాలు వంటి మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని, మౌలిక వసతులను కల్పించాల్సి ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనకు మరోమారు కేసీఆర్ గొప్ప అవకాశమిచ్చారని ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్షయని, బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఐదు లక్షల కేసీఆర్ బీమా పథకం, రేషన్ కార్డు పై సన్న బియ్యం, అర్హులైన మహిళలకు నెలనెలా 3వేల రూపాయల జీవనభృతి అందించే సౌభాగ్య లక్ష్మి వంటి ఎన్నో సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పెట్టారని, అవన్నీ అమలు కావడం కోసం ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో రామగుండంలో గులాబీ జెండా ఎగర వెయ్యాలని, భారీ మెజారిటీతో గెలిపించి తనకు మరో మారు ఎమ్మెల్యేగా సేవ చేసే అదృష్టాన్ని కలిగించాలని, కెసిఆర్ ని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మీ ఆశీర్వాదం కోసమే నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభను ఏర్పాటు చేశానని, గురువారం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఉదయం 10 గంటలకు జరగనున్న నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సభ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఈ విలేఖరుల సమావేశం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగీ అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు రాష్ట్ర బీ.ఆర్.ఎస్ కార్యదర్శి మూల విజయ రెడ్డి కౌశిక హరి నడిపెల్లి మురళీధర్ రావు అడ్డాల రామస్వామి మాదాసు రామమూర్తి తోడేటి శంకర్ గౌడ్ మెతుకు దేవరాజ్ పిల్లి రమేష్ చిప్ప రాజేషం మండ రమేష్ గౌడ్ పోగాకుల కోంరయ్య నాయుని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ఆశీర్వదించండి..

హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో కేసీఆర్ లాంటి నాయకుడు లేదని అన్నారు. దేశంలో అన్ని రంగాలలో తెలంగాణ నెం.1 స్థానంలో దూసుకుపోతుందని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించుకోవాలన్నారు. ప్రతిపక్షాల పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని, వారికి వారి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో తెలియదనీ ప్రజలను గందరగోళానికి గురిచేయడానికి మళ్లీ వస్తున్నారన్నారు. వాళ్ళ భ్రమలో పడవద్దని ప్రజలకు సూచించారు.మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీల వారు అభివృద్ధి చేయలేదని, ఎమ్మెల్యే సతీష్ కుమార్ వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, అలాంటి సతీష్ కుమార్ ను మరొకసారి ఆశీర్వదించి హుస్నాబాద్ ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ ఎం పీ బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసిఆర్ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టే పెట్టి అభివృద్ధి నిరోధకులుగా మారారని అన్నాడు. ఆనాడు తెలంగాణ గురించి కేసిఆర్, తెలంగాణ ప్రజానీకం, యువకులందరూ కొట్లాడుతూ ఉంటే తెలంగాణ వచ్చేదా, చచ్చేదా అని హేళన చేసిన వారు ఇప్పుడు వచ్చి మేము అభివృద్ధి చేస్తామనడం ఆశ్చర్యంగా ఉందని, వారి మాయ మాటలు నమ్మవద్దని తెలంగాణను చీకట్లోకి నెట్టవద్దని ప్రజలకు సూచించారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి హాజరైన గులాబీ శ్రేణులకు, మహిళలకు యువకులకు ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు

# ఖమ్మం చరిత్రలో ఇన్ని నిధులు ఎప్పుడైనా వచ్చాయా...

**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ /అక్షరం న్యూస్ :** ఖమ్మం నగరం 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు అధ్వర్యంలో సారథి నగర్ లో ఆత్మీయ సమ్మేళనం, 26వ డివిజన్ చర్చ్ కాంపౌండ్ నందు మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ చరిత్రలో ఏనాడైన మంత్రి పదవి వచ్చిందా ఇంత అభివృద్ధి జరిగిందా అని మంత్రి పువ్వాడ అన్నారు.ఇక్కడ ఎమ్మెల్యే గా, మంత్రి గా ఉండటం వల్లే నేడు రూ.2500 కోట్ల రూపాయలు తీకురాగలిగినం అన్నారు.గడచిన 75ఏళ్లలో నగరం ఇంత అభివృద్ధి ఏ పార్టీలు కూడా చేయలేదు.కేవలం రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసమే వాడుకున్నారు అన్నారు. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వ వచ్చినంక సబ్బండ వర్గాల ప్రజల కోసం, ప్రజా అవసరాల కోసం అనేక వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నార.గడచిన10ఏళ్లలో ఖమ్మం స్వరూపమే మారిపోయింది. ఇక్కడ జరిగిన అభివృద్ధి. ఇతర నగరాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు కానీ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఇదంత నేనే చేశాను అని ప్రజలకు నిస్సుగ్గుగా చెప్తున్నాడు. ఇక్కడ ఎవరు అభివృద్ధి



చేశారో ప్రజలు గమనించాలని కోరారు. ఇక్కడ గెలవడం కోసం విష ప్రచారంకు తెరలేపి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని విమర్శించారు .ఇలాంటి వలస వాదులకు ప్రజలు గెట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఇక్కడి ప్రజలు తుమ్మల ను తరిమికొట్టినా మళ్ళీ ఇక్కడికి వచ్చి కాంగ్రెస్ నుండి పోటీచేస్తున్నాడని అన్నారు.

మీరంతా మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ జె సి కృష్ణ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, అమారగాని వెంకన్న, ఖామర్, పొట్ల రామనాథం, కోటేశ్వరరావు, %ం%.వెంకటేశ్వర్లు, గౌతమ్ బాబా, వెంకటకృష్ణ, పోట్ల శ్రీకాంత్, అసిఫ్ అహ్మద్, బండ వెంకటేష్, కన్నం ప్రసన్న కృష్ణా, పిట్టల ప్రవీణ్, బొల్లేపల్లి విజయ్, రవీందర్ తదితరులుపాల్గొన్నారు

## కేసీఆర్ విజనరీ లీడర్..

(మొదటి పేజీ తరువాయి)



తరలి వెళ్లి నామినేషన్ వేశారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో కేసీఆర్ లాంటి నాయకుడు లేదని, అభివృద్ధి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని దేశంలో అన్ని రంగాలలో తెలంగాణ నెం. 1స్థానంలో దూసుకుపోతుందని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించుకోవాలని ప్రతిపక్షాల పార్టీలకుఅభ్యర్థులు కరువయ్యారని, వారి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో తెలియదు, ప్రజలను గందరగోళానికి గురిచేయడానికి మళ్లీ వస్తున్నారు వాళ్ళ భ్రమలో పడవద్దని ప్రజలకు సూచించారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీల వారు అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే సతీష్ కుమార్ వేలకోట్లతో అభివృద్ధి చేశారని, అలాంటి సతీష్ కుమార్ ను మరొకసారి ఆశీర్వదించి హుస్నాబాద్ ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసిఆర్ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టే పెట్టి అభివృద్ధి నిరోధకులుగా మారారని, ఆనాడు తెలంగాణ గురించి కేసిఆర్, తెలంగాణ ప్రజానీకం, యువకులందరూ కొట్లాడుతూ ఉంటే తెలంగాణ వచ్చేదా, చచ్చేదా అని హేళన చేసిన వారు ఇప్పుడు వచ్చి మేము అభివృద్ధి చేస్తామనడం ఆశ్చర్యంగా ఉందని, వారి మాయ మాటలు నమ్మవద్దని తెలంగాణను చీకట్లోకి నెట్టవద్దని ప్రజలకు సూచించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ గత తొమ్మిది ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి చేశారని, గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశారని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించుకోవాలని గతంలో ఉన్న కమ్యూనిస్టు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నియోజకవర్గానికి ఏమీ చేయలేదని ఇప్పుడు మేము ప్రజలకు సేవ చేస్తామని వస్తున్నారు జాగ్రత్త ప్రజలందరూ వారి మాటలు నమ్మవద్దు. అభివృద్ధి కాముకుడు, నిత్యం ప్రజల శ్రేయస్సుకై తపించే నాయకుడు సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు.

ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా 9 ఏండ్లలో నియోజకవర్గాన్ని 9,500 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో ఘననీయంగా అభివృద్ధి చేశానని, అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం, అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తులు, పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు, బీసీ ఎస్సీ ఎస్టీ గురుకులాలు, మోడల్ స్కూల్లు, పల్లె దవఖానాలు, హుస్నాబాద్ ఆసుపత్రిని అప్గ్రేడ్ చేసుకున్నామని, హుస్నాబాద్ మున్సిపాలిటీని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నామని, గొర్రెల పంపిణీ కార్యక్రమం, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఇలా అనేక పథకాలు, నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని, ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని ఎలక్షన్ టూరిస్టులు వస్తూ ఉంటారు, పోతుంటారు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల మధ్య ఎల్లప్పుడూ నేను ఉంటా అని అన్నారు, రానున్న రోజుల్లో ఇంకా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని,హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ మరొకసారి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తెలియజేస్తూ, హుస్నాబాద్ ప్రజలందరూ అభివృద్ధిని చూసి మరొకసారి ఆశీర్వదించాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును ఎన్నికల తరువాత ప్రారంభిస్తామని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి భారీగా హాజరైన గులాబీ శ్రేణులు, మహిళలు యువకులు, ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెరిగిపోయిన కుల రాజకీయాల ప్రాముఖ్యత

'మొదటి పేజీ తరువాయి)



ఎన్నికల్లో గెలువాలంటే ఏదో ఒక బలమైన నినాదం తో జనాల్లోకి వెళ్లాలనే ఉద్దేశ్యం కనుమరుగైపోయింది. ప్రతీ రాజకీయ పార్టీ ఒక్కోఇంట్లో ఉన్న ఓట్లను లెక్క గట్టి డబ్బులు ఇవ్వడం తో ప్రజలు తెలివిగా అందరి నుంచి డబ్బు తీసుకుంటూ ఎవరికి ఓటు వేయాలో వారికే ఓటు వేస్తున్నారు. ఓట్లను అమ్ముకోవద్దు అనే నినాదం కేవలం నినాదంగానే మిగిలిపోతుంది. ఎన్నికల్లో డబ్బు ప్రవాహం ఉన్నన్ని రోజులు ఓట్లు కొనే వారు, అమ్మే వారు వర్ధిల్లుతూనే ఉంటారు.

## బీఎస్పీ నాయకుల ఇంటింటి ప్రచారం



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-08(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండల మొర్రాయిపల్లె గ్రామంలో గడప గడపకు ఏనుగు గుర్తు ప్రచార కార్యక్రమం ప్రారంభించారు ఏనుగు గుర్తుకు ఓటు వేసి పిట్టల భూమేష్ ముదిరాజ్ ని గెలిపించాలని గడప గడప కు ప్రచారం కొనసాగించారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బహుజన సామాజిక పార్టీతోనే బహుజనులకు రాజ్యాధికారం చేకూరుతుందని అన్నారు.ఏండ్లు గడిచిన 90 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీలు ఒక్క శాతం ఉన్న ఓసీలు బహుజనులకు రాజ్యాధికారం అందించకుండా పరిపాలన సాగిస్తున్నారని ఈ దొరల , రెడ్ల,పరిపాలన అంతం కావాలంటే రానున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూడిది నవీన్ ,ఉపాధ్యక్షులు జోగేల్లి శ్రీనివాస్ ,కుడుదుల సాయి కుమార్ కార్యదర్శులు నరేందర్ సంతోష్ మొఱ్ఱయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు సడిమేల కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ వినూత్న ప్రచారం



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-08(ఆక్షరం న్యూస్):** కోటి విద్యలు కూటి కొరకే.....కోటి విన్యాసాలు ఓటు కొరకే అని చెప్పుకోవాలిప్పుడు. ఎన్నికల్లో కేటీఆర్ మెజార్టీ లక్ష్యంగా ముందుకెళుతోన్న ముస్తా బాద్ టిఆర్ఎస్ శ్రేణులు, కొత్త పంథా ఎంచుకున్నారు. ఇంటింటికి తిరిగి ఓట్లగడటమే కాదు....ఓటర్లను ఆకట్టుకునేందుకు చిత్ర విచిత్ర విన్యాసాలు చేస్తున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తా బాద్ మండల కేంద్రం లో బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహా రెడ్డి నేతృత్వంలోవినూత్న పద్దతుల్లో ఓట్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగుతున్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చెవుల మల్లేశం ప్రచారం లో భాగంగా మంగలి షాప్ లోకి ప్రచారం కు వెళ్లి కటింగ్ తీసుకుంటున్న వ్యక్తి వద్దకు ఓటును అభ్యర్థించారు కేటీఆర్ ను లక్ష మెజార్టీ గెలిపిద్దాం అని కోరారు.ప్రచారాలను ముమ్మరం చేసి గెలుపే లక్ష్యంగా నాయకులు ప్రజల్లోకెళ్తున్నారు. ఓట్లు అభ్యర్థిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం వికలాంగులు వృద్ధులు వితంతులు తరలిరండి




"**పెద్దపల్లి టౌన్ నవంబర్ 08 అక్షరం న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం నవంబర్ 11 న ఛలో హైదరాబాద్ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున పెద్దపల్లి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లోని వికలాంగులు వృద్ధులు వితంతువులు హైదరాబాద్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ మేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వరూప మహాసభ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు ఐరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో విహెచ్ పిఎస్ జాతీయ అధ్యక్షులు ఎల్ గోపాల్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్ అంబాల రాజేందర్ నాయకులు తేజ కొండ్ర వివేక్ కనుకుంట్ల ఆకాష్ అంబాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

- రెండు గంటల్లోనే దొంగతనం కేసును చేధించిన పోలీసులు
- అభినందించిన ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-08(అక్షరం న్యూస్):** దొంగతనం కేసును సిరిసిల్ల పోలీసులు రెండు గంటల్లోనే ఛేదించారు. కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రు. 2,30,000 వేల రూపాయలు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ నగర్ కి చెందిన సిలుముల రాజనర్సు అనే వ్యక్తి మంగళవారం పట్టణంలోని యూనియన్ బ్యాంక్ లో తన పెన్షన్ డబ్బులు రు. 2,30,000 రూపాయలు వేయడానికి నడుచుకుంటూ నటరాజ్ థియేటర్ దారిగుండ వెళ్ళే క్రమంలో పట్టణంలోని సుభాష్ నగర్ చెందిన కవ్వంపెళ్ళి హరీష్, శాప అరవింధ్ ఇద్దరు బైక్ మీద వచ్చి, బండి వెనకాల కూర్చున్న ఒకరు బండి దిగి రాజనర్సు కొట్టి డబ్బులను లాక్కొని బండిపై పారిపోయినారని తెలిపారు. బాధితుడు యినా సిలుముల శంకర్ నారాయణ ఫిర్యాదు చేశాడని. వెంటనే స్పందించిన సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ బి.ఉపేందర్ తన క్రైమ్ టీమ్ సిబ్బంది, సిసిఎస్ సిఐ రవీందర్, సిబ్బందితో కలిసి రెండు గంటల వ్యవదిలోనే సిరిసిల్లాలోని సుభాష్ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు., నిందితుల నుండి దొంగిలించిన రు. 2,30,000 వేల రూపాయలు, మోటార్ సైకిల్ ను సీజ్ చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్పీ తెలిపారు. దొంగతనం కేసులో చాకచక్యంగా వ్యవహరించి రెండు గంటల్లో నింధుతులను పట్టుకున్న టౌన్ సిఐ ఉపేందర్, టాస్క్ ఫోర్స్ సీఐ రవీందర్, సిబ్బంది పుల్కమ్ శ్రీనివాస్, శ్రీకాంత్, ఆక్సర్, తిరుపతి లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ ఉదయ్ రెడ్డి, సీఐ ఉపేందర్, సిబ్బంది శ్రీనివాస్, శ్రీకాంత్, గోపాల్, నాగరాజు ఉన్నారు.

# భారీ ర్యాలీతో లగిశెట్టి నామినేషన్...

- జనసంద్రంగా మారిన సిరిసిల్ల రోడ్లు
- గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న లగిశెట్టి శ్రీనివాస్





**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్ 8(అక్షరం న్యూస్):**సిరిసిల్ల నియోజకవర్గ పట్టణ పరిధిలో పద్మశాలీల జనాభా శాతం ఎక్కువగా ఉంది. లగిశెట్టి శ్రీనివాస్ పద్మశాలి వర్గానికి చెందిన వ్యక్తి. లగిశెట్టి శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వృద్ధాశ్రమాన్ని గత కొన్ని ఏండ్ల నుండి నడిపించడం జరుగుతుంది. అంతేకాకుండా తన యొక్క ట్రస్ట్ నుండి కొత్తగా పెళ్లి కాబోయే వదువులకు పుస్తే మట్టెలు, చీర పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూడా నడిపిస్తున్నారు. సిరిసిల్ల పద్మశాలిలో లగిశెట్టి శ్రీనివాస్ అంటే తెలవని వారు ఉండరు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ ఉపాధ్యక్షుడుగా కూడా ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా తన యొక్క బలగాన్ని తీసుకవెళ్తూ సుమారుగా పదివేల మందితో భారీ ర్యాలీగా వచ్చి బుధవారం లగిశెట్టి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి ర్యాలీగా వచ్చి అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం లగిశెట్టి నామినేషన్ దాఖలు చేశారు. ర్యాలీలో దాదాపు 7వేలకు పైగా మహిళలు, 80 శాతం పద్మశాలీలతో పాటు అన్ని సామాజిక వర్గాల ప్రజలు పాల్గొన్నారు. భారీ ర్యాలీ సందర్భంగా పట్టణంలో పలుచోట్ల ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ ర్యాలీని చూసిన పలువురు పద్మశాలి ముద్దుబిడ్డ బరిలో ఉండడం చాలా గర్వంగా ఉందంటున్నారు. మరోవైపు పద్మశాలిలు ఇలాగే ఒక్కతాటిపై ఉంటే లగిశెట్టి శ్రీనివాస్ గెలుపు ఖాయమని సిరిసిల్ల నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది. సిరిసిల్ల నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు చిక్కెదురు అయ్యేటట్టుగా ఉందనీ ప్రజలు అనుకుంటున్నారు. మొత్తానికి బరిలో నిలుచుంటున్న అభ్యర్థులకు గెలుపు ఎవరి వైపు ఉంటుందో వేచి చూడాల్సిందే.

# కాల్వ శ్రీరాంపూర్‌లో రేవంత్ రెడ్డి, విజ్జన్న జన్మదిన సంబరాలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 8 అక్షరం న్యూస్:** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, మల్కాజిగిరి ఎంపీ, టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి జై కాంగ్రెస్ విజ్జన్న గారి నాయకత్వం వర్ధిల్లాలంటూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ మాట్లాడుతూ ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో అనేక రకమైన ఇబ్బందులు పడ్డ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషి చేయాలి అన్నారు. ప్రజలందరి కష్టాలు పోవాలని అన్నారు. అదే విధంగా ఎస్సీ బందు అని బిసి బంధు అని ఏదైతే ప్రజలను మభ్యపెట్టి బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్న వారంతా మళ్లీ కాంగ్రెస్ పార్టీకి తిరిగి రావాలన్నారు. విజ్జన్న గెలుపుకు కొరకు పనిచేయాలని అన్నారు. విజ్జన్న గెలుపే లక్ష్యంగా అందరు కూడా ఉండడంతో రానున్న జన్మదిన వేడుకలు తప్పకుండా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వేడుకలు మరియు ఎమ్మెల్యేగా విజ్జన జన్మదిన వేడుకలు మరి ఎన్నో జరుపుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా మన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు మన నియోజకవర్గంతో పాటు వేరే నియోజకవర్గాలకు ఫోన్ చేసి మన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే బాధ్యత మన అందరిదీ మీద ఉండాలని అన్నారు. తప్పకుండా అందరు కూడా కలిసికట్టుగా పనిచేసి విజ్జన్న గెలిచిన తర్వాత ఎన్ని రోజులైతే కష్టాలపాల యమో ఆ కష్టాలు అన్నిటికీ కూడా బిఆర్ఎస్ పార్టీ ఓటమి చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గజానవేన సదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్ యాదవ్, ఎనగంటి రవి, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, సబ్బని రాజమల్లు, గోలి సుధాకర్, రానవేన శ్రీనివాస్, క్రాంతి కుమార్, ఎనగంటి నవీన్, ఆశాడపు సురేష్, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎండి రహీమ్, మేడి అశోక్ గౌడ్, గారగంటి ఐలయ్య,కొండిల్లా ప్రశాంత్,శ్రావణ్ కుమార్, బందెల శ్రీనివాస్,తాండ్ర గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు లింగం రాణి కాంగ్రెస్‌లో చేరిక

- బిఆర్ఎస్,బీఎస్పీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు
- మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడిద్దాం
- కెకె మహేందర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/ నవంబర్ -8 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు ప్రవీణ్ టోనీ అద్వర్యం లో ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి సమక్షం లో చేరారు. దశాబ్ద కాలంగా అనేక హామీలు ఇచ్చి నిరుపేదల సంక్షేమాన్ని మరచి ఏ యొక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మోసపూరితంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికలలో పారదోలాలని కేకే మహేందర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండలంలోని గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు లింగం రాణి కి మరియు తంగళ్ళపల్లి పట్టణం మాజీ రెడ్డి సంఘం అధ్యక్షులు గంగ రాజీ రెడ్డి ఆధ్వర్యంలో తంగాళ్ళపల్లి కి చెందిన యువకులు 45 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెరెళ్ళ గ్రామ బీఎస్పీ అధ్యక్షులు ఆనంద్ మరియు గ్రామ యువకులు 30 మంది చేరారు,వీరికి కేకే మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను అసెంబ్లీకి పంపాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ భూపతి,సుద్దాల శ్రీనివాస్, లక్ష్మీరాజం, శ్రీకాంత్, మునిగెల రాజు. భారత్,పరశు రాములు.హారిక,సరిత,భాగ్య, శంకర్,లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# రామగుండంలో బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కోరుకంటిని గెలిపించండి

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన వై.ఎస్.ఆర్.టి.పి రామగుండం ఇంచార్జ్
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 8/అక్షరం న్యూస్:** రామగుండం లో ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ ని భారి మెజార్టీతో గెలిపించాలని బీ.ఆర్.ఎస్ శ్రేణులకు రాష్ట్ర మంత్రి బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.బుధవారం హైదరాబాదు ప్రగతి భవన్ లో రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం వై.ఎస్.ఆర్.టి.పి ఇంచార్జ్ బీ.ఆర్.ఎస్ జిమ్మిబాబు బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.మంత్రి బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.రామగుండం నియోజకవర్గం లో గులాబీ జెండా ఎగురవేయాలనీ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ కి 50 వేల మెజార్టీ అందించేలా కృషి చేయాలన్నారు.ఎమ్మెల్యే వెంట బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి కౌటం బాబు గోపు ఆయులయ్య యాదవ్ ఉన్నారు.

# రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ మరోసారి గెలవాలనీ బీఆర్ఎస్ విద్యార్థి యువజన నాయకుల పాదయాత్ర



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 8/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం గా గెలవాలని, అదేవిధంగా పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మరోమారు ఎమ్మెల్యే కావాలని గులాబీ దండు దీక్షబూనారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అనుబంధ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాదయాత్ర కు శ్రీకారం చుట్టారు.రామగుండం ఎఫ్‌సీ.ఐ క్రాస్ రోడ్ నుంచి బయలుదేరిన ఈ పాదయాత్ర ను నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు విజయమ్మ పౌండేషన్ అధ్యక్షుడు కోరుకంటి మణిదీప్ లు ప్రారంభించారు. అంతేకా కుండా పార్టీ మహిళా నాయకురాలు విద్యార్థి యువజన నాయకులకు మంగళ హారతులు ఇచ్చి పంపించారు. ఇక్కడి నుంచి బయలుదేరే ఈ పాదయాత్ర కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆది వారహస్వామి టెంపుల్ కు చేరనుంది. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని... అలాగే ఎమ్మెల్యే చందర్ మరోమారు విజయ సాధించాలని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇంచార్జీ నారదాసు లక్ష్మణరావు మాట్లాడుతూ... ఆది వరహా స్వామి ఆశీస్సులతో మరోమారు సీఎం కేసీఆర్ కావడంతో పాటు ఇక్కడ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజయం సాధిస్తారని అన్నారు. తద్వారా రాష్ట్రం తో పాటు మన ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు దోమ్మేటి వాసు జడ్సన్ ఇరుగురాళ్ల శ్రావన్ మేకల అబ్బాస్ చింటు నిట్టూరి రాజు పట్ల మధు గాండ్ల సునిల్ భూషనవేని సంతోష్ బంటీ పులి రాకేశ్ కుమార్ నాయక్ దండు పవన్ అనిల్ గఫూర్ సారయ్య నాయక్ మధుకర్ రెడ్డి హరిష్ రెడ్డి తోట హరిష్ విష్ణు సాయి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాన్ని వీడి కారెక్కిన కౌన్సిలర్



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 08 (అక్షరం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న వేళా వేములవాడలో భారతీయ జనతా పార్టీకి దెబ్బమీద దెబ్బ తగులుతుంది. మంగళవారం బీజేపీ కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్ పార్టీని వీడి బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరగా, బుధవారం వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన కోనాయపల్లి 13వ వార్డ్ బీజేపీ కౌన్సిలర్ గడ్డమీది లావణ్య-శ్రీనివాస్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. కోనాయపల్లిలోని కౌన్సిలర్ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుర్మట్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి లక్ష్మీ నరసింహా రావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, గజానంద రావు, ఆర్.సి రావు,రామతీర్థపు రాజు, రాజేశం, గోపు బాలరాజు, ఈర్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 8 అక్షరం న్యూస్:** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం(4-58 బీఆర్ఎస్ అనుబంధ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరు ప్రకాష్, ఎన్పిడిసీఎల్ కంపనీ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. 1104 సంఘానికి చెందిన జెఎల్ఎం పి సతీష్, కె. అరుణ్ కుమార్, అన్ మెన్ కార్మికుడు సిహెచ్ సతీష్ టిఆర్ వికెఎస్ లో బుధవారం చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసేలా ప్రతీ ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ అధ్యక్షుడు గర్మిల్ల ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇల్లందుల ప్రసాద్, మంథని డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు మౌలానా, లింగారెడ్డి, నాయకులు బుకారి నాగరాజు, కిరణయ్య, నర్సయ్య, కొదురుపాక శ్రీనివాస్, ఉప్పులేటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసిన మాళోత్ రాందాస్ నాయక్ ..





**ఖమ్మం/ వైరా నవంబర్ 8 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన సందర్బంగా సీఎల్పి లీడర్ మల్లు భట్టి విక్రమార్క ని కలిసి వారి ఆశీర్వాదములు పోందిన కాంగ్రెస్ పార్టీ వైరా అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ అనంతరం భట్టి విక్రమార్క కి శాలువా కప్పి రాందాస్ నాయక్ సన్మానించారు.స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు భట్టి విక్రమార్క తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, వైరా మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 7 అక్షరం న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారి సమక్షంలో పెద్దపల్లి స్వగృహం నందు నేడు ఓదెల మండలం బాయమ్మపల్లి, జీలకుంట, గోపాలపల్లి, పెద్దపల్లి మండలం కాసులపల్లి, పెద్దపల్లి పట్టణం 29వ వార్డ్, 8వ వార్డు మరియు 25వ వార్డు నుండి బుర్ర రవి, ఎస్కే ఖలీల్, మామిడాల లక్ష్మీనారాయణ, ఈరుమల్ల కుమార్, గుంటి సతీష్, కడారి తిరుపతి దాదాపు 200 మంది పైగా పార్టీలో చేరగా వారికి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి 10 సంవత్సరాలు అధికారం కట్టగడితే దోచుకున్నరే తప్ప ప్రజలకు ఏం చేసింది లేదు అన్నారు, ఇంకా ఆ పార్టీలను నమ్మి మరల మోసపోవద్దన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ పూర్రేల స్వప్న గౌడ్, 8వ వార్డ్ కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ, మాజీ 12వ వార్డు కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్, రామిల్ల కిషన్, దాసరి కిషన్, బోడ రమేష్ తదితరలు పాల్గొన్నారు

## ఎంపీ నామతో కలిసి నామినేషన్ దాఖలు చేసిన పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి..



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్):** బీఆర్ఎస్ పార్టీ పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావుతో కలిసి ఎన్నికల అధికారి కార్యాలయానికి వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు .ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు .కెసిఆర్ పెద్ద ఎత్తున చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలే పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని చెప్పారు .దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిన తెలంగాణ మోడల్ ను మిగతా రాష్ట్రాలు అవలంభిస్తు న్నాయని అన్నారు .పదేళ్ళలో తెలంగాణా దేశంలోనే ఎనలేని అభివృద్ధిని సాధించిందని చెప్పారు .తాను ,ఉపేందర్ రెడ్డి రైతు బిడ్డలమని, స్థానికంగా అందుబాటులో ఉంటున్నామని చెప్పారు, ఇక్కడే పుట్టి, పెరిగి ఇక్కడే తుది శ్వాశ వరకు ఉంటామని, ఉపేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నామ నాగేశ్వరరావు కోరారు.

## వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్‌కి బీ ఫామ్ అందజేత..



**ఖమ్మం/వైరా నవంబర్ 8 (అక్షరంన్యూస్):** వైరా అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోతు రాం దాస్ నాయక్ నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ 10 స్థానాల్లో గెలుస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**- బీఆర్ఎస్ పార్టీ నుండి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు..**



**ఖమ్మం/వైరా నవంబర్ 8 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం వైరా ఏనుకూరు మండలాల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 మంది సర్పంచులు నలుగురు ఎంపీటీసీలు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు పొంగిలేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బి ఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు ప్రజాప్రతినిధులు పలువురు రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరటం అభినందనీయమని అన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన వంద రోజుల్లో అమలు చేసే గ్యారెంటీ పథకాలను ఇంటింటికి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయటం లో విఫలమయ్యారని విమర్శించారు వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ ,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి డానియల్, వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనం సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టొద్దు..

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 08 (అక్షరం న్యూస్):** ఎంతోమంది అమరుల త్యాగాల వల్ల,13 ఏండ్ల పాటు కోట్లాడి సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దని బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు పిలుపునిచ్చారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం కథలపూర్ మండలం గంభీర్ పూర్, బొమ్మెన, దూలూరు, దుంపేట్ గ్రామాల్లో మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని, దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతు బంధు, రైతు భీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అలాంటి రాష్ట్రాన్ని దొంగల చేతిలో పెట్టి, మోసపోయి, గోస పడొద్దని సూచించారు. సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలన్నా, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నిండాలన్న మళ్ళీ ఒకసారి కారు గుర్తుపై ఓటేసి సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, సేవ చేయాలనే ఆశయంతో వస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి-గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య-గంగాధర్, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వర్ధినేని నాగేశ్వరరావు, కో-అప్షన్ సభ్యుడు ఎం.డి రఫీ, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడీల గంగప్రసాద్, ప్యాక్స్ చైర్మన్ గంగాధర్, వైస్ చైర్మన్లు శీలం మోహన్ రెడ్డి, మిట్టపల్లి లక్ష్మీ-గంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమ దేవేందర్, సర్పంచులు పోతు సింధూజ-రాజశేఖర్, పిడుగు లావణ్య-తిరుపతి, అంబాటి లత-పురుషోత్తం, ఎంపీటీసీలు నక్క లక్ష్మీ-నాగరాజు, మల్యాల రమేష్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు బొడ్డు బాలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కేతిరెడ్డి మహిపాల్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నల్ల గంగాధర్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెక్కపల్లి రాజు కుమార్, ఓ.సి సెల్ అధ్యక్షుడు రొక్కం హరీష్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు అన్నారపు రమేష్ లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# కారెక్కేపోదాం ఇంటింటి ప్రచారం నిర్వహించిన చల్మెడ కుమార్తె...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 08 (అక్షరం న్యూస్):** గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం కోనరావుపేట మండలంలోని మరిమడ్ల,అహ్మద్ ఉస్సేన్ పల్లె, భూక్యారెడ్డి తండా, కమ్మరిపేట తండా, గొల్లపల్లి, వట్టిమల్ల గ్రామాలలో బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు కుమార్తె చల్మెడ నిహారిక, జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. మల్కపేట బిడ్డగా, సేవ చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్న చల్మెడను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇదిలా ఉండగా ప్రచారంలో భాగంగా స్థానిక మహిళ ప్రజాప్రతినిధులు, సోదరీమణులతో కలిసి ఆయా గ్రామాలకు వెళ్లిన చల్మెడ కూతురు నిహారికను చూసి పల్లె ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఆకట్టుకునే రీతిలో ఆమె మాట్లాడిన మాటలకు మంత్రముగ్దులై, నిహారిక రాక చాలా సంతోషాన్ని ఇచ్చిందని, ఆడబిడ్డ రాక గ్రామాల్లో పండగ వాతావరణం నింపిందని చర్చించుకున్నారు. అనుకోకుండా వచ్చిన అతిథి నిహారికకు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మహిళ విభాగం అధ్యక్షురాలు చీటి సంధ్య, మాజీ ఎంపీపీ మ్యాకల రజనీ, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు గోపు పర్శరాములు, సర్పంచులు ఇస్లావత్ దివ్య-ప్రవీణ్, ప్రమీల-తిరుపతి, ఆరె లత-మహేందర్, కొమ్ము స్వప్న-దేవయ్య, మాట్ల అశోక్, సూర్య నాయక్ లతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరాస్వామి మృతికి ఎంపీ నామ ఘన నివాళి



**ఖమ్మం /తల్లాడ కల్లూరు నవంబర్ 8 (అక్షరంన్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వ్యక్తి గత సహాయకులు ( పి.ఏ ) జి. నాగరాజు తండ్రి గోపాలం వీరస్వామి ( మాజీ ఆర్మీ ) ఇటీవల వారి స్వగ్రామం కల్లూరు లో మృతి చెందగా, బుధవారం జరిగిన దశ దిన కర్మ కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, వీరాస్వామి చిత్ర పటానికి పూల మాల వేసి,సంతాపం తెలిపి, ఘనంగా నివాలర్పించారు. కుటుంబ సభ్యులు నాగరాజు, ప్రవీణ్ తదితరులను పరామర్శించి, వారిని ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వీరాస్వామి ఆత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని ప్రార్థి%శీ%చారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ ,పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, రమేష్, పార్టీ నాయకులు పోలోజు సుధాకరా చారి ,నామ సతీష్, ఉబ్బన ప్రభాకర్, దామాల రాజు, ఎంపిపి పూర్ణయ్య, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ ,మునిగంటి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీల అమలు చేస్తాం

**- చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు**



**దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 08(అక్షరం న్యూస్)** దుబ్బాక మండలం పరిధిలోని గంబీర్ పూర్ గ్రామం,ఆరెపల్లె చికోడ్ గ్రామం, పోతారం గ్రామంలలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుబ్బాకను సిద్దిపేటకు తాకట్టు పెట్టే నాయకులు కావాలా.. లేక దుబ్బాకను అభివృద్ధి చేసే నాయ కులు కావాలో ఓటర్లు నిర్ణయించుకోవాలని సూచించారు.దుబ్బాకలో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప ఇంకెవరూ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2లక్షల రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంగర రవీందర్, ఆనంతుల శ్రీనివాస్, మంద శ్రీనివాస్, మట్ట కిషన్ రెడ్డి,గంబీర్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జింక కనకయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం మండల అధ్యక్షులు ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి, దేవా గౌడ్,మరియు ఆనంతుల రాజు, నరేందర్ రెడ్డి, యాదవ రమేష్. సీనియర్ నాయకులు. చేపూరి నర్సింహులు గౌడ్. ఆశనుల దేవా గౌడ్. కృష్ణ గారి శ్రీనివాసరెడ్డి. మిద్దె ప్రసాద్. మాషా బోయిన రాములు. ఎండి జాంగిరి. పరస చంద్రశేఖర్.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొల్యూషన్ లేకుండా దీపాల వేడుకలు జరుపుకోవాలి



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 8/ అక్షరం న్యూస్:**ప్లాస్టిక్ రహితంగా , పొల్యూషన్ లేకుండా దీపావళి వేడుకలు జరుపుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు సూచించారు. స్వచ్ఛ దివాళి - శుభ దివాళి ప్రచార కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో గాంధీ నగర్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి ప్రమిదలలోనే దీపాలు వెలిగించాలని అన్నారు. దీపాలను పోలి ఉండే ప్లాస్టిక్ ప్రమిదలు ఉపయోగించవద్దని , కాలుష్య కారకమైన టపాసులను కాల్చవద్దని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం క్లీన్ , గ్రీన్ , సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ దివాళి జరుపుకునేలా అందరినీ ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , జూనియర్ అసిస్టెంట్ శంకర్ రావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ , మెప్మా సి ఓ లు శ్వేత , ఊర్మిళ , ప్రియదర్శిని , స్వప్న ఆర్ పి లు పాల్గొన్నారు.

## పట్టణ బి.సి. సెల్ అధ్యక్షుని నియామకం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 8, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణ బి.సి సెల్ అధ్యక్ష బాధ్యాతలను టి.కే.ప్రభాకర్ కు అందచేశారు. బిసి సెల్ జిల్లా అధ్యక్షులు మహేష్ పెండ్యాల అనుమతితో టి.పీ.సి.సి. ఉపాధ్యక్షులు విజయ రమణారావు ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది.ఈ సందర్భంగా టి.కే.ప్రభాకర్ తన నియమకానికి సహకరించిన టి.పి.సి.సి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు, మాజీ యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బాయి గౌడ్, మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, జడ్పిటిసి స్వరూప ప్రకాష్ రావు, సింగిల్విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో 6 వార్డు కౌన్సిలర్ ఊట్ల వర ప్రదీప్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మతీన్, అప్పల తిర్మల, నలవెల్లి రాజమౌళి, న్యాతరీ దేవేందర్ , కోట శ్రీనివాస్, హేమన్ రాజ్ , న్యాతరీ శంకర్ పాల్గొన్నారు.

## ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు..




ఖమ్మం/తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రాష్ట్ర మాజి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తరఫున కాంగ్రెస్ నేతలు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ తో పాటు 'బి' ఫామ్ సైతం సమర్పించారు. ఖమ్మం నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జావేద్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ 'ఏ' బ్లాక్ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ పిఏసిఎస్ ప్రెసిడెంట్ ఎలగొండ స్వామి, న్యాయవాది రత్నాకర్ రావు ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తుమ్మల తరఫున నామినేషన్ పత్రాలు సమర్పించారు.

## కేటీఆర్‌ని భారీ మెజారిటీతో గెలిపించండి

**- బీఆర్ఎస్ నాయకురాలు చేరాల స్వాతి**



**రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్–,8 (అక్షరం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారము సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావు గెలుపు కోసం బీ ఆర్ ఎస్ నాయకురాలు ప్రచారం చేశారు. సిరిసిల్లలోని సాయినగర్ లో వినూత్న రీతిలో ఛాయి అమ్ముతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేరాల స్వాతి మాట్లాడుతూ కేటీఆర్ భారీ మెజారిటీతో గెలవాలని అన్నారు. మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కోన సాగించినట్లు తెలిపారు. ఇంతకముందు ఉన్న పథకాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. వాటితోపాటు కొత్త పథకాలను కూడా ప్రజలకు అందించడానికి మీ ముందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని అన్నారు. రాష్ట్రంలోనే సిరిసిల్ల నియోజకవర్గంను గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి చేశారని,. సిరిసిల్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్...

**- నాయుడు పేట జంక్షన్ నుంచి కాల్వొడ్డు వరకు ర్యాలీ..**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8( అక్షరం న్యూస్): ఖమ్మం :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి గా గురువారం నామినేషన్ ను దాఖలు చేయనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉదయం 11గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడు పేట జంక్షన్ నుంచి కాల్వొడ్డు వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో పాటు సీపీఐ శ్రేణులతో కలిసి నడుచుకుంటూ ర్యాలీగా వెళ్లి పాలేరు నియోజక వర్గ ఆర్వో కార్యాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. కావున కాంగ్రెస్, సీపీఐ శ్రేణులు పెద్దఎత్తున హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు తంగళ్ళపల్లి విద్యార్థులు



**కోహెడ/సిద్ధిపేట,నవంబర్ 08(అక్షరం న్యూస్):** గజ్వేల్ లో జరిగిన జిల్లాస్థాయి బేస్ బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన తంగళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జక్కి శశి కుమార్, సూర హర్షిణి, మౌటం రచన లు ఈనెల 9న మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది, విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనందులకు గ్రామ సర్పంచ్ పాము నాగేశ్వరి–శ్రీకాంత్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎస్.పద్మ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, ఎంపిక కావడానికి వారికి ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి.రాజ్ కుమార్ ను అభినందించారు

# మీ బిడ్డగా వస్తుండు ఒక్క అవకాశం ఇచ్చి ఆది శీనన్నను గెలిపించండి..!

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్..**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 08 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణగాంధీ నగర్ లో బుధవారం రోజున గడపగడపకు ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మీ కష్ట సుఖలు తెల్సిన వ్యక్తిగా మీ బిడ్డగా ఒక్కసారి అవకాశం ఆది సీనన్నకు మద్దతు ఇవ్వాలని కోరారు.. అందుబాటులో ఉండి మీకు సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వాలని వారు ప్రజలను కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే 500 సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని వారన్నారు 2500 ఇంట్లో ఉన్న ప్రతి మహిళకు ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వారన్నారు ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు పేద ప్రజలకు అందే విధంగా ఉంటుందని ఒక్క అవకాశం చేతు గుర్తుపైన ఓటు వేసి ఆది శీనన్న భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు చిలుక రమేష్, కౌన్సిలర్ బింగి మహేష్, నాయకులు పుల్కం రాజు, పులి రాంబాబు, కోయినేని శ్రీనివాస్, ఇప్పప్పుల వినోద్, ముప్పిడి శ్రీధర్, సూగూరి లక్ష్మి, తోట రాజు, బైరి సతీష్, కనికరపు రాకేష్, తోట లహరి, గుర్రం తిరుపతి, మూల కిషోర్, కోలకాని రాజు, కూర దేవయ్య, వస్తాది కృష్ణ, గురువయ్య, అరుణ్ తేజ, పోతారం నవీన్, మహాదేవుని అంజన్న, కోయాల్కర్ మస్తాన్, రెక్సిన్ శీను, సాబీర్, గంగిశెట్టి మహేష్, ముద్రకోల మహేష్, ముక్తికాంతా జమున, కుమ్మరి శేఖర్, లింగం, ఎడ్ల శీను, ఇబ్రహీం, షేక్ ఫిరోజ్, నక్క సాయి,ఇన్నారం సాగర్, సోహెల్ ఖాన్, సల్మాన్, తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు సి.ఎం.పి.ఎఫ్ చిట్టీలు ఇవ్వాలని డిమాండ్

**- ఓసిపి 5 రోడ్ లో ఆందోళన నిర్వహించిన ఏఐటీయూసి.**




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 8/ అక్షరం న్యూస్:** సింగరేణి లో పని చేస్తున్న దాదాపు 36 వేల కాంట్రాక్టు కార్మికుల కు గత ఐదు సంవత్సరాలుగా సి.ఎం.పి.ఎఫ్ చిట్టీలు యాజమాన్యం ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 రోడ్డు లోని కార్మికుని విగ్రహం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బాద్యులు ఎం.ఎ.గౌస్, శనగల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం సి.ఎం.పి.ఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వకుండా జాప్యం చేస్తుందని, దీని వల్ల కాంట్రాక్టు కార్మికుల కు తమ సి.ఎం.పీ.ఎఫ్ వివరాలు తెలియక పోవడం తో ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు. సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఉన్న టిబిజికేఎస్ యూనియన్ వీరి సమస్యలను పరిష్కరించడం లో వైఫల్యం చెందిందని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రం కాంట్రాక్టు కార్మికుల ఓట్లు కావాలని అధికార పార్టీ నాయకులు వస్తారని, కానీ వారి సమస్యలను పట్టించుకోవడం లేదని వారు. ఆరోపించారు.

2018 నుండి నేటి వరకు సంవత్సరాలు గడిచినా సి.ఎం.పి.ఎఫ్ పాస్ పుస్తకాలు కానీ, వి.వి స్టేట్మెంట్లు కానీ కార్మికులకు ఇవ్వడం లేదనే బుధవారం సెక్టార్ 1. సివిక్ ఓసిపి 5 రోడ్ క్లీనింగ్ జోన్ లో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి కార్మికుల నుండి కట్ చేసిన పూర్తి సమాచారానికి సంబంధించినవి స్టేట్మెం ట్లు రికార్డులను ఇవ్వకపోవడం వలన ఇబ్బందులు వస్తున్నాయని, కనుక వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పి రమ, విజయ, రాజమ్మ, ఈశ్వరి, ఇంద్రజ తిరుమల వినోద స్వప్న, కోమల, సమ్మక్క, లలిత, రాజు, రాములు లక్ష్మయ్య లు తదితరులు పాల్గొన్నారు.

# 25 రోజులు కష్టపడితే వచ్చేది మన ఇందిరమ్మ రాజ్యం...

**- కాళేశ్వరం ప్రాజెక్టు పై నివేదిక ఇచ్చిన కూడా ఎందుకు మౌనంగా ఉన్నారు..**

**- కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన చేసిన ఘనుడు పై ఎందుకు అరెస్టు చేయలేదో చెప్పాలి..**

**- విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ,ఐపాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు ఇంకా 25 రోజులు కష్టపడితే వచ్చేది మన రాజ్యమే.. ఇందిరమ్మ రాజ్యమే అని మాజీ ఎంపీ, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఎవరు ఎన్ని బెదిరింపులు, కేసులు నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీలో భయపడే వారు ఎవరు లేరని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి బయటకు వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రజలకు గొప్పలు చెప్పిన రూపశిల్పి కేసీఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి పై దర్యాప్తు సంస్థలు నివేదికలు ఇచ్చిన కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోందో ప్రజలకు చెప్పాలన్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు, వరదలు వస్తే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదం ఉందని నివేదికలో ఉందన్నారు. ఇంత ప్రమాదం ఉంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేపు కాళేశ్వరం ప్రాజెక్టు తో ప్రజల ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగిన తర్వాత స్పందింస్తారా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్ప కేసీఆర్ అందులో భాదితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బోర్డర్లో సైనికులు పనిచేసే విధంగా పని చేయాలన్నారు.

# మదన్ లాల్ నామినేషన్ విజయవంతం చేయండి



**ఖమ్మం/ వైరా నవంబర్ 8 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ శుక్రవారం వైరా లో నామినేషన్ దాఖలు చేస్తున్నారు అని బీఆర్ యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అన్నారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ నామినేషన్ కార్యక్రమంలో వైరా కొనిజర్ల ఏన్కూరు జూలూరుపాడు కారేపల్లి మండలాల్లోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉదయం 11 గంటలకు వైరా లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని, మధ్యాహ్నం రెండు గంటలకు మదన్ లాల్ నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరించి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి మదన్ లాల్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జున రావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,సమన్వయ కర్త బోయినపల్లి క్రిష్ణా మూర్తి, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ,,కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య,కౌన్సిలర్ చాల్లగొండ నాగేశ్వరరావు,లాగడ పాటి ప్రభాకర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,మొరంపుడి ప్రసాద్,మాదినేని ప్రసాద్ ,మొరంపుడి బాబు రావు,దొంతేబోయన వెంకటేశ్వర్లు, నూకల వాసు,మరికంటి శివ,ఏదునూరి శ్రీనివాస్ రావు,దొంతేబోయన గోపి, కామినేని శ్రీనివాస్ రావు,మున్సిపాలిటీ కో ఆప్షన్స్ సభ్యుడు బిబా,తాడికమళ్ళ నాగేశ్వరరావు,సాదం రామారావు,దాసరి శ్రీనివాస్ రావు,కొణతాల పల్లి సుబ్బారావు,ఉయ్యూరి రమ క్రిష్ణా, మేరుగు రత్న రాజు,ముల దుర్గా ప్రసాద్,పణీతీ సురేష్,మడుపల్లి క్రిష్ణా,వీలాసాగరం నరేష్,నారపోగు కిరణ్,నల్లగొండ నాని,గోరంట్ల చందు,శివ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన ప్రాథమిక హక్కు ఓటు హక్కు..

**- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**

**ఖమ్మం /తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్):** భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన ప్రాథమిక హక్కు ఓటు హక్కు అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఐటి హబ్ లో జరిగిన స్వీప్ కార్యక్రమంలో పాల్గొని, ఐటి ఉద్యోగులకు ఓటు ప్రాధాన్యత, సి విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు అనేది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అని, పౌరులు తమను ఎవరు పరిపాలించాలో, వారు ఎలా పరిపాలించబడతారో చెప్పడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. ఓటు వేయగల సామర్థ్యం అనేది ఒక హక్కు మాత్రమే కాదు, బాధ్యత అని, ఎందుకంటే ఇది పౌరులందరి వాణిని వినిపించేలా, వారి ప్రయోజనాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించేలా చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు, ఇరుగు పొరుగు, స్నేహితులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం వుంటాయని ఆయన అన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలోవుందో తెలుసుకోవాలని, తమదే కాక, తమ సంబంధికుల ఓట్ల విషయమై విచారణ చేయాలన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధ్రువీకరణ చూపి ఓటు వేయవచ్చున్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు.

సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఫిర్యాదుకు 20 నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రయివేటు ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి 10 తర్వాత ప్రచారం తదితర వాటిపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్, ఐటి ఉద్యోగులచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్, ఐటి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.





## కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మహిళలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్/ నవంబర్ 08 :** ఎల్లారెడ్డిపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అప్సరా ఓన్నిసా ఆద్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బుధవారం రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు,వెంకటాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీలలో పనిచేసిన మహిళలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేస్తున్న అబివృద్ధి సంక్షేమం నచ్చి జక్కు లక్ష్మి, ఎం రేఖ, పి జలజ , ఎం నర్సవ్వ , ఎం లక్ష్మి , ఎం జయ , శ్రీ లక్ష్మి , బి దేవవ్వ ,పి లక్ష్మి , పీ కలవ్వ ఎం కలవ్వ, ఎం లతా, డి లక్ష్మీ, డి భాగ్యలక్ష్మి లు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు, వారికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కల రామారావు , జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు, ఎంపీపి పిల్లి రేణుక కిషన్, సెస్ మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, వెంకటాపురం సర్పంచ్ అంజమ్మ నరసయ్య, ఎంపిటిసి సభ్యులు మామిళ్ల తిరుపతి బాబు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా రాజు



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 08 (అక్షరం న్యూస్) :** ఓదెల మండల కేంద్రంలో బుధవారం మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నికలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ రఇళ్ల రాజేశం ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘం ప్రతినిధులు హాజరయ్యారు వారి సమక్షంలో మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా నాంసాని పల్లి గ్రామానికి చెందిన ఈరవేనా రాజు ముదిరాజ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ గూడెం గ్రామం కార్యదర్శిగా కొమిర గ్రామానికి చెందిన సెనవేనా మొండయ్య ముదిరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు డైరెక్టర్లుగా పిట్టల అంజయ్య ముదిరాజ్ పొత్కపల్లి పెండెం రాములు ముదిరాజ్ ఓదెల కనుకుంట్ల సాయిలు ముదిరాజ్ ఉప్పరపల్లి ఐలవేన రాజయ్య ముదిరాజ్ రూపు నారాయణపేట పిట్టల కొమురయ్య ముదిరాజ్ పిట్టల ఎల్లయ్య పల్లె నేదురు రాజు ముదిరాజ్ మడక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మణికొండ మున్సిపాలిటీలో జోరుగా బీఆర్ ఎస్ ప్రచారం..



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 08/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీలోని సంతోష్ నగర్, పుప్పాలగూడ ఓల్డ్ విలెజ్, దుర్గ నగర్, శివ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మణికొండ బీఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బలమైన నాయకత్వం అవసరమని రాష్ట్రంలో కెసిఆర్ కు సరితూగే బలమైన నాయకుడు ఎవరు లేరని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయన్నారు.

రాబోయే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నీలేష్ దూబే, ధనరాజ్, శ్రీకాంత్, కుమార్, రాజేంద్రప్రసాద్, అరిఫ్, గణేష్, గంగాధర్ శాస్త్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9న విద్యుత్ వినియోగదారుల సదస్సు

**- వేణుగోపాల చారి**

**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 08(అక్షరం న్యూస్):** ఈనెల 9న ఓదెల మండలంలోవిద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించినట్లు ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్.వి వేణుగోపాల చారి ఒక పట్టణంలో తెలియజేశారు ఈ నేపథ్యంలో కాలిపోయిన నియంత్రకల మార్పు సర్వీస్ పునరుద్ధరణ లోల్టేజ్ హెచ్ తగ్గులు డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపు లోపాలు కాలిన మీటర్లు మార్పు నూతన సర్వీస్ మంజూరు అదనపు లోడు క్రమబద్ధీకరణ సర్వీస్ పేరు మార్పు తదితర సమస్యలపై పరిష్కారానికి ఫిర్యాదులు దరఖాస్తులు స్వీకరించబడతాయని అదేవిధంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేయించుకోవాలని ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈ సదస్సుకు ఓదెల కాల్వ శ్రీరాంపూర్ తో పాటు జిల్లాలో ఇతర మండలాల వినియోగదారులు హాజరు కాగలరని తెలిపారు.

## రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక

**-దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరు వెంకట స్వామి గౌడ్**




**దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్08.(అక్షరం న్యూస్):** సిద్దిపేట్ జిల్లా అక్బురుపేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బుధవారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరు వెంకట స్వామి గౌడ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరెన్నో పదవులు అధిరోహించి, ప్రజలకు సేవ చేయాలని వారు దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో డిసెంబర్ 3 నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని డిసెంబర్ 9 నాడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపడతారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అక్కపల్లి బల్ నర్సా గౌడ్, ఉపాధ్యక్షుడు గజబింకర్ అశోక్,ప్రధాన కార్యదర్శి కోరంపల్లి యాదవ రెడ్డి,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేర్ పల్లి తరుణ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమటం మల్లేశం, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పల్లె అనిల్,మహిళ అధ్యక్షురాలు సుమలత,గ్రామ అధ్యక్షుడు చందు,మహిళ అధ్యక్షురాలు విజయ, నాయకులు తిప్పన బోయిన స్వామి, తిప్పనబోయిన యాదయ్య ,షేర్ పల్లి స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యక్షులు ఉపాధ్యక్షుల జన్మదిన వేడుకలు



**ఓదెల /పెద్దపల్లి నవంబర్ 08 (అక్షరం న్యూస్):** ఓదెల మండల కేంద్రంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ వీరిద్దరి జన్మదిన జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతుందని అదే వారికి పెద్ద బహుమతి ఇవ్వాలని ప్రతి ఒక్క కార్యకర్త కృతనిచ్చేయంతో పనిచేస్తున్నారని తప్పకుండా వారి ఆశయాలు నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో అధికారం చేపట్టబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమంలో చింతం కుమార్ స్వామి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు నాగపూర్ రవి రెడ్డి రజనీకాంత్ బోడ కుంటి శంకర్ గొర్ల శ్రీనివాస్ పిట్టల నర్సింగం క్యాతం వెంకన్న సంతోష్ బండారి కుమార్ పెండం లక్ష్మణ్ తో పాటు వివిధ గ్రామాల పార్టీ అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు ప్రచారం..

**ఖమ్మం/వైరా నవంబర్ 8 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డులో గురువారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు కేసిఆర్ భరోసా తో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు కేసిఆర్ సంక్షేమం గురించి వివరిస్తూ తెలంగాణ రాకముందు ఏ విధంగా అభివృద్ధి ఉంది ,తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచించాలి అన్నారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి దే అన్నారు .కేసీఆర్ ఆశీస్సులతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బానోత్ మదన్ లాల్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,సమన్వయ కర్త బోయినపల్లి క్రిష్ణ మూర్తి, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణ,కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్,కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య,కౌన్సిలర్ చాల్లగొండ నాగేశ్వరరావు,లాగడపాటి ప్రభాకర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,మొరంపుడి ప్రసాద్,మాదినేని ప్రసాద్ ,మొరంపుడి బాబు రావు,దోంతేబోయన వెంకటేశ్వర్లు,నూకల వాసు,మరికంటి శివ,ఏదునురి శ్రీనివాస్ రావు,దొంతేబోయన గోపి, కామినేని శ్రీనివాస్ రావు,మున్సిపాలిటీ కో ఆప్షన్స్ సభ్యుడు బిబా,ఉంద్ర శ్యామ్ బాబు,తాడికమళ్ళ నాగేశ్వరరావు,తడికమళ్ళ నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాస్ రావు,కొణతాల పల్లి సుబ్బారావు,ఉయ్యూరి రమ క్రిష్ణ, మేరుగు రత్న రాజు,ముల దుర్గా ప్రసాద్,పణీతీ సురేష్,మడుపల్లి క్రిష్ణ,వీలాసాగరం నరేష్,నారపోగు కిరణ్,నల్లగొండ నాని,గోరంట్ల చందు,శివ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సోమరపు నామినేషన్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 8/అక్షరం న్యూస్:** స్వతంత్ర అభ్యర్థి గా రంగంలోకి దిగిన సోమారపు సత్యనారాయణ అట్టహాసంగా నామినేషను వేశారు. తన అనుచరులు,అభిమానులు మరియు ప్రజలు భారీ ఎత్తున నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు,స్వతంత్ర అభ్యర్థిగాపోటీ చేస్తున్న సోమవారం సత్యనారాయణ ప్రత్యర్థులకు దీటుగా ప్రచారంలోముందుకు సాగుతూ నే ఈ రోజు నామినేషన్ వేయడం జరిగింది.భారీగా తరలి వచ్చిన తన అభిమానులతో కలిసి ప్రధాన కూడలిలో తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ రామగుండం ప్రజలు తనకి ఎప్పుడూ మద్దతుగా నిలిచారని గతంలో ఏ విధంగా అయితే నన్ను స్వతంత్ర అభ్యర్థి గా నన్ను గెలిపించారొ,ఈసారి కూడా తప్పకుండా తిరిగి నన్ను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తారనె నమ్మకం నాకు ఉందని అన్నారు.



అవినీతి పరులకు,గూండాలకు,కబ్జాదారులకు, రామగుండం ప్రజలు భయపడరని,అవినీతి రహిత పాలన,అభివృద్ధి కోసం పాటుపడే నాయకునికి ప్రజలు మరొకసారి ప్రజలు పట్టం కడతారని,ప్రజలకి నా పైన పూర్తి విశ్వాసం ఉందని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుం టానని,గెలిచాక యువకులకు,మహిళలకు,స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి వారు జీవితం లో ఎదగడానికి సహకరిస్తానని తెలిపారు.తాను అధికారంలోకి వక్చాక మిగిలిపోయిన అన్ని పనులు పూర్తి చేసి రామగుండం నియోజకవర్గాన్ని తెలంగాణ లోనే ఆదర్శ నియోజవర్గం గా తీర్చి దిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమా రపు అరుణ్,లావణ్య,మాజీ మేయర్ రాజమణి, కుసుమ,మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ,కోదాటి ప్రవీణ్,వడ్లూరి రవి,రవి నాయక్,మామిడాల చంద్రయ్య ,కిషన్ రావు, వీరన్న, పత్తి సంజీవ్,సుభాష్,నారాయణ రెడ్డి,బిక్షపతి, చంద్రశేఖర్ గౌడ్,సంపంగి శ్రీనివాసు,కమల్ గౌడ్, రాజు డేవిడ్,రాయ మల్లు,రమణారెడ్డి,సురేష్ అడ్వకేట్ సురేష్,రాయాలింగు,పాశం రాజు,వీరేశం ,సునిల్, సురెందరు,అరవిందు,కిషోర్,సురేష్,రాకేష్ వాసు,కృప, శ్యామ్ రాజ్,నిఖిల్,యశ్వంత్,ప్రకాష్, కార్తీక్,వరుణ్, సంపత్,రాజు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నూతన కలెక్టరేట్లో రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్):** ఖమ్మం :సువిధ యాప్ ద్వారా అనుమతులు ఇస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు సువిధ ద్వారా 424 అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. క్రొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి, క్షేత్రస్థాయి తనిఖీలు పూర్తిచేసి, రాజకీయ పార్టీల అభ్యంతరాలు ఉంటే స్వీకరించి, ఈ నెల 10 లోగా పరిష్కరిస్తామన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పాఠశాలల పేర్లు తప్పుగా పడడంతో, పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పుకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు, ఇందులో అభ్యంతరాలు ఉంటే తెలుపాలన్నారు. ఇందులో ఖమ్మం నియోజకవర్గం నుండి పాండురంగాపురం, ఖానాపురం, కొత్తూరు, పాలేరు నియోజకవర్గం నుండి పెద్ద తాండ, బోధ్య తాండ, నాయకన్ గూడెం, వైరా నియోజకవర్గం సమ్య తాండ, లావుడ్య తాండ, వెంకట్యా తాండ, చింతల తాండ, మధిర నియోజకవర్గం మత్కేపల్లి, పందిళ్ళపల్లి, రామకృష్ణాపురం, ఆళ్లపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. సత్తుపల్లి మండలం అయ్యగారిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రానికి 1728 మంది ఓటర్లు ఉండడంతో ఆక్జిలరి పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు ఆయన అన్నారు. నామినేషన్ల స్వీకరణ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమల రావు, బీజేపీ పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి నున్న నాగేశ్వరరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటిలతో కాంగ్రెస్ గెలుస్తుంది

- కేకే మహేందర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-08(అక్షరం న్యూస్):** అన్ని గ్రామాలలో ఆరు గ్యారెంటీ లతో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అని, ముస్తాబాద్ లో ప్రచారంలో తక్కువ పాల్గొన్నానని కేకే మహేందర్ రెడ్డి అన్నారు గురువారం ముస్తా బాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన కార్యకర్తల సమావేశం కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కార్యకర్తలు నాయకులపై ఉన్న నమ్మకమే తో ఇతర ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నానని, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి అనారోగ్యానికి గురి కావడం బాధాకరమన్నారు. తనకు ఎన్నికల్లో 2010, 2018,ప్రస్తుతం అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ కి ధన్యవాదాలు తెలిపారు. 2009లో సిరిసిల్ల నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు మీరంతా అండగా ఉండి కేకే మహేందర్ రెడ్డి అంటే రాష్ట్రవ్యాప్తంగా పేరు తెచ్చిన ఘనత మీదే తప్ప నా గొప్పతనం కాదన్నారు. మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అయిన తర్వాత బీ ఆర్ ఎస్ ఇచ్చిన హామీలు మాటలు కోటలు దాటాయని చేతలు తంగేళ్ళు దాటుతలేవు అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు 1200 మంది అమరవీరులైతే వారి ఆశయాన్ని నెరవేర్చుతానని మాట ఇచ్చి గ్యారెంటీ ఇచ్చి నిలిపిన ఘనత సోనియా గాంధీకి చెందుతుందన్నారు ఒకపక్క రాష్ట్రం ఇస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని తెలిసి కూడా సోనియాగాంధీ తెలంగాణను ప్రకటించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 60 కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ ప్రస్తుతం ఐదు లక్షల 30 కోట్ల అప్పుల ఊబిలో ఊరకపోయిందన్నారు కేవలం అధికార ఉందని అహంకారంతో పరిపాలన తెరాస కోసాగించిదన్నారు. నిరుద్యోగ భృతి, దళితలకు భూమి, డబల్ బెడ్ రూములు దళిత సీఎం లాంటి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు అప్పటి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి రు 30000 కోట్ల తగో చేవెళ్ల ప్రణహిత ప్రాజెక్టు చేపడితే కెసిఆర్ రీడ్ డిజైనింగ్ పేరుతో లక్ష కోట్లు వే చ్చించి అవినీతికి పాల్పడ్డారన్నారు మేడిగడ్డ పిల్లర్లు కుంగి పోయాయని అన్నారు అన్నారం , సుందిళ్లలో బుంగ పడిందని అన్నారు డ్యాములు నాణ్యత లేకుండా నిర్మించారని, అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపి బీ అర్ ఎస్ లు నాణానికి రెండు బొమ్మ బోరుసుల ఉన్నాయని ఎద్దేవా చేశారు అనేక స్కాములు చేస్తున్న బీ ఆర్ ఎస్ పై బిజెపి ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారి మధ్య సయోధ్య కుదిరింది అన్నారు మంత్రి కేటీఆర్ కు ఓటమి భయం పట్టుకొని తనని గెలవకుండా అభ్యర్థిని నిలబెట్టారని లోపాయికార ఒప్పందంతో ఇదంతా నడిపిస్తున్నారు అన్నారు ప్రస్తుతం కెసిఆర్, కేటీఆర్ లను ప్రజలను నమ్మేలా లేరన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రజల్లోకి వెళితే మనమే జెండా ఎగరేస్తామన్నారు .బి ఆర్ ఎస్ ఏర్పాటు చేసినవి ఆశీర్వాద సభలు కాదని వీడ్కోలు సభలని ఎద్దేవా చేశారు అన్ని మండలాల్లో అధికారంలో ఉన్న సామాజిక వర్గానికి చెందిన వారికి అధికారం ఉన్నప్పటికీ దొరల పాలనే అన్ని మండలాల్లో నడుస్తుందన్నారు నేడు సిరిసిల్లలో నామినేషన్ వేస్తున్నానని ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఈనెల 10వ తేదీన టి పి సి సి అధ్యక్షులు కామారెడ్డి లో నామినేషన్ వేస్తున్న నేపథ్యంలో మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు అక్కడ జరిగే బహిరంగ సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య వస్తున్నారని సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తారన్నారు అదేవిధంగా ఈనెల 11వ తేదీన సిరిసిల్ల తంగళ్ళపల్లి ముస్తాబాద్ మండలాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారని దీనికి కర్ణాటక నుంచి ఎన్నికల ఇన్చార్జిగా వెంకటేష్ హాజరవుతారని తెలిపారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదటి విడత పూర్తయిన నేపథ్యంలో రెండో విడత గడపగడపకు ప్రతి కార్యకర్త ఆరు గ్యారేంటి లను వివరించాలన్నారు ఇప్పుడున్న పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని ఇందిరమ్మంటే ప్రజలకు నమ్మకం ఉందని బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పై నమ్మకంతో ప్రజలు ఓటు వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు బుర్ర రాములు.గౌడ్, గుండెల్లి శ్రీనివాస్,నిమ్మల.రవి మిరియాల కార్ శ్రీనివాస్,బాను కరుణాకర్, ఏళ్ల గౌడ్,అన్ని గ్రామాల.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అష్టగుర్తి,కేజి సిరిపురం గ్రామాల్లో పోలీస్ ఫ్లాగ్ మార్చ్..



**ఖమ్మం/వైరా నవంబర్ 8 (అక్షరంన్యూస్):** రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక ప్రాంతాలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని వైరా ఏసిపి రహమాన్ కోరారు. బుధవారం ఖమ్మం జిల్లా వైరా మండలం అష్టగుర్తి, కేజీ సిరిపురం, గొల్లనపాడు గ్రామాలలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలపై పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ ఏసిపి యుం.ఏ రెహమాన్ మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ప్రజలు ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని కోరారు. రాజకీయ పార్టీలు ప్రచారాల సందర్భంగా ఘర్షణలు లేకుండా శాంతి భద్రతలు కాపాడాలని కోరారు. ఎలాంటి ఘర్షణలు జరిగిన వందకు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏసిపి రహమాన్, అసిస్టెంట్ కమాండ్ కూల్ దీప్, సిఐ ఎన్ సాగర్, ఎస్సైలు మెడా ప్రసాద్, శంకర్రావు, పోలీస్ సిబ్బంది. పోలీస్ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయాలి



**నవంబర్ 8 (అక్షరంన్యూస్):** రాజేంద్రనగర్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తుక్కుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీ నుండి యువకులు పెద్ద ఎత్తున తరలి రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ని కలిసి మార్కండేయ నగర్ యువకులు శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ లో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాలని ఒక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో బీ.ఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. బిజెపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చింటూ, బాసకృష్ణ, పున్న నవీన్, రాజు, నవీన్, సాయి, వెంకట్, లలిప్, భారత్, శివ, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు...



**మెదక్, బ్యూరో/ హత్నూర/ నవంబర్08( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫామ్ రావడంతో మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన హత్నూర మండల నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ వావిలాల నర్సింలు ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు బీఆర్ఎస్ మైనారిటీ మాజీ మండల అధ్యక్షులు హబీబ్ బాబ బీఆర్ఎస్ ఉద్యమ సీనియర్ నాయకులు ఆబేద్ అలీ సాజిద్ అలీ ఎండి గౌస్ జావీద్ మండల యువత అధ్యక్షులు కిషోర్ మాజీ సర్పంచ్ శ్రీకాంత్ ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ వెంకటేశం గౌడ్ అక్తర్ అలీ సాబేర అలీ తదితరులు పాల్గొన్నారు.